క్లుప్తంగా

సన్మానం

చార్మినార్: బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీని ఆయాతుల్లా మెహదీ మహదవీపూర్ ఘనంగా సన్మానించారు. పాతబస్తీ దారుషిఫాలో మంగళవారం సాయంత్రం జరిగిన యామ్ షియా ఇస్లామిక్ టీవీ చానల్ ఆధ్వర్యంలో జరిగిన ఇస్లామిక్ క్వీజ్ అవార్డు వేడుకల సందర్భంగా ఆయనను సత్కరించారు. నజాఫ్-ఎ-అశ్రఫ్ ఇరాక్‌లోని అయతుల్లా-ఉల్-ఉజ్మాస్ సయ్యద్ అల్-హుస్సేనీ అల్-సిస్తానీ కార్యాలయం ప్రతినిధి మౌలానా సయ్యద్ పాయం హైదర్ రజ్వీ, ఆలిండియా షియా పర్సనల్లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మీర్జా యూసుఫ్ అబ్బాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాదపూజ


విద్యార్థులను సత్కరిస్తున్న నాగ్‌నాథ్

చార్మినార్: సంస్కృతి, సంప్రదాయాలకు విలువనిచ్చే విధంగా టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి హైస్కూల్ విద్యార్థులకు పాదపూజ చేసి సన్మానించారు. బీదర్ జిల్లా బాల్కి తాలుకా కమల్‌నగర్‌కు చెందిన డాక్టర్ చెన్న బసవ పట్టదేవర హైస్కూల్ విద్యార్థులు ఎడ్యుకేషన్ టూర్‌పై నగరానికి వచ్చిన సందర్భంగా ఆయన వారిని సత్కరించి ఆహ్వానం పలికారు. గురుప్ప టొన్న, చెన్న బసవ గడే, మేఘరాజ్ పవర్, మైనా పాటిల్ తదితరులు ఉన్నారు.

నేడు రాష్ట్రస్థాయి అర్చక పరీక్షల అవగాహన ప్రత్యేక ప్రసారం

సుల్తాన్‌బజార్: రాష్ట్రస్థాయి అర్చక పరీక్షల కోసం దేవాదాయశాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని అర్చకులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దేవాదాయ అర్చక ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు కందూరి కృష్ణమాచారి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు అర్చక పరీక్షలపై లైవ్‌లో అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో దేవాలయాల్లో పనిచేసేందుకు ఈ అర్హత పరీక్ష ఉంటుందన్నారు. 6, 7 తేదీల్లో ఉంటాయన్నారు. వక్తలుగా బాగవతుల వంశీకృష్ణమాచార్య, రాష్ట్ర ఆగమ సలహామండలి సభ్యులు డాక్టర్ మహంతయ్య, సీహెచ్ శ్రవణ్‌కుమార్ అవదాని, గోపాలకృష్ణ శర్మ తదితరులు అర్చకులకు లైవ్‌లో అవగాహన కల్పిస్తారని, వివరాలకు ఫోన్: 040–234540326, 23540726.

కేలండర్ ఆవిష్కరణ



జియాగూడ: జియాగూడ ఇమాంపురా నవభారత్ సంఘం కేలండర్‌ను జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ ఆవిష్కరించారు. నవభారత్ సంఘంలో సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఇమాంపురా బస్తీ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. సంఘం సలహాదారులు సి.నర్సింగ్‌రావు, వి.నర్సింగ్‌రావు, డి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు జి.వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వై.జస్వంత్‌కుమార్, కోశాధికారి ఎం.మహేష్‌బాబు, సహ కోశాధికారి ఉమ్రాజ్, సి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడుతున్నారని మహిళ ఫిర్యాదు


అయూబ్ ఖాన్

దూద్‌బౌలి: తనకు సంబంధించిన ఇల్లును ఖాళీ చేయాలంటూ అయూబ్‌ఖాన్‌కు చెందిన అనుచరులు బెదిరిస్తున్నారంటూ ఓ మహిళ హుస్సేనీ ఆలం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం.. ఖిల్వత్ ప్రాంతానికి చెందిన జమీల్ ఉన్నీసాకు సంబంధించి బహదూర్‌పురాలో ఓ ఇల్లు ఉందని, ఆ ఇల్లును ఖాళీ చేయాలంటూ ఆయూబ్ ఖాన్ అనుచరులు అజ్హర్, మజ్హర్ అనే వ్యక్తులు బెదిరిస్తున్నారని, వారి నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆయూబ్ ఖాన్ పాత్ర ఉందా? లేదా? అనే కోణంలో విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మంత్రి తలసాని నివాసంలో మహాపడి పూజ

సాక్షి, సిటీబ్యూరో: ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ వేదికగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. మంత్రి తలసాని పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకరరావు, జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచారి, ఎమ్మెల్సీ తాతా మధు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

వైద్యం అద్భుతం.. పరిసరాలు అధ్వానం

ఉస్మానియా దంత వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజాసింగ్


దంతవైద్యశాలలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా దంత వైద్యశాలలో వైద్య సేవలు అద్భుతంగా ఉన్నా ఇక్కడి పరిసరాలు శుభ్రంగా లేవని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లోథా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఉస్మానియా దంత వైద్యశాలను సందర్శించారు. ఆస్పత్రి అధికారులతో కలిసి వైద్యం అందుతున్న తీరును పరిశీలించారు. దంత వైద్యశాలకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి సైతం ప్రజలు ఇక్కడికి వస్తుంటారని, ఇక్కడి వైద్యసేవలు బాగున్నా, శానిటేషన్ బాగాలేదని అసహనం వ్యక్తం చేశారు. 52 మంది సిబ్బందితో శానిటేషన్ చేపడుతున్నా, పరిసరాలు శుభ్రంగా లేవన్నారు. తీరు మార్చుకోవాలని సంబంధిత శానిటేషన్ సిబ్బందిని హెచ్చరించారు. మార్చుకోకపోతే సదరు ఏజెన్సీని రద్దు చేయాలని లేఖ రాయాల్సి వస్తుందని హెచ్చరించారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌కు శుభాకాంక్షలు


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) తదితరులు

అబిడ్స్: మంత్రి సత్యవతి రాథోడ్‌కు హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 6వ తేదీన టీఎన్జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా డైరీ, కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్జీఓస్ యూనియన్ ముందుంటుందని అన్నారు. నిరంతరం బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రంగనాథుడి సేవలో స్పీకర్


స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులను సన్మానించిన ఆలయ సభ్యులు

జియాగూడ: తెలంగాణలో అత్యంత పురాతన జియాగూడ రంగనాథస్వామి ఆలయంలో జరిగే ధనుర్మాస వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం జియాగూడ రంగనాథ ఆలయంలో కొనసాగుతున్న ఉత్సవాలకు హాజరై రంగనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్‌టీ.చారి, శేషాచార్యులు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతర పోచారం శ్రీనివాసరెడ్డి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన గ్రేటర్ టీఆర్ఎస్ నాయకులు వై.శ్రీనివాస్‌గుప్తా, సి.బాబు, మనోజ్‌కుమార్, పి.నర్సింగ్‌రావులను కలిసి ఉద్యమకారులకు పూర్తి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ నాయకులను సన్మానిస్తున్న మామిడి ప్రభాకర్ తదితరులు

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలో ఉద్యోగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. ఈ మేరకు డీఎంహెచ్ఎస్ టీఎన్జీఓ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, ప్రతాప్ పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీఓస్ నాయకులు శ్రీకాంత్, శ్రీరాములు, చక్రధర్, క్రాంతి, హరి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ


మహా పడిపూజలో జి.లక్ష్మణ్‌రావు గురుస్వామి, మహేష్ గురుస్వామి తదితరులు


అబిడ్స్: అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు. గోషామహల్ ఐదుగుళ్ల వద్ద ఈ పూజా కార్యక్రమం జోరుగా చేశారు. జి.లక్ష్మణ్‌రావు గురుస్వామి, మహేష్ గురుస్వామి, సాయి గురుస్వామి, అభిషేక్ గురుస్వామి, రాకేష్, పవన్, మణికంఠతో పాటు పలువురు స్వాములు పూజల్లో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములకు భిక్ష నిర్వహించారు.

ఆలోచింపజేసిన 'మినిష్టరొత్తాండు'


మినిష్టరొత్తాండు నాటికలో ఓ సన్నివేశం

నాంపల్లి: బీఎం రెడ్డి దర్శకత్వంలో పెద్దింటి అశోక్ కుమార్ రచించిన విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన మినిష్టరొత్తాండు నాటిక ఆలోచింపజేసింది. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మహతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు తెలుగు వర్సిటీలో ప్రదర్శించిన పంచమ సాంఘిక నాటకోత్సవాల్లో భాగంగా రెండో రోజు ముగింపు సందర్భంగా మంగళవారం రెండు నాటికలను ప్రదర్శించారు. సుప్రసిద్ధ సాహితీవేత్త వోలేటి పార్వతీశం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లలిత కళాపీఠం డీన్ డాక్టర్ కోట్ల హనుమంతరావు అతిథులుగా హాజరయ్యారు. బాల సాహిత్యవేత్త దాసరి వెంకటరమణను ఉప్పలూరి సుబ్బరాయశర్మ పురస్కారంతో సత్కరించారు.

హత్య కేసులో నిందితులకు రిమాండ్



చాంద్రాయణగుట్ట: హత్యలకు అడ్డాగా మారిన చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో తాజాగా వారం క్రితం వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రెండు కత్తులు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ప్రసాద్‌వర్మ వివరాల ప్రకారం.. పూల్‌బాగ్‌కు చెందిన సయ్యద్ ఆజం అతడి స్నేహితుడు గబ్బార్ గౌస్‌ను గతంలో చాంద్రాయణగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. జైలు నుంచి విడుదలైన ఆజం తన స్నేహితులైన గబ్బార్ గౌస్, మహ్మద్ ఖలీంఖాన్‌ల కారణంగానే గంజాయి, మద్యం వంటి అలవాట్లకు బానిసయ్యాడంటూ సోదరుడు సయ్యద్ గౌస్(23) ఎదుట గోడు వెళ్లబోసుకున్నాడు. ఈ విషయమై కక్ష పెంచుకున్న సయ్యద్ గౌస్ ఎలాగైనా గబ్బార్ గౌస్, ఖలీం ఖాన్‌లలో ఎవరినైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. స్నేహితులైన రాయల్ కాలనీకి చెందిన మహ్మద్ మినాజ్(24), అక్బర్ అలీ(32)తో కలిసి గత నెల 27వ తేదీన ఆటోలో గుల్షన్ ఎక్బాల్ కాలనీలోని ఖలీంఖాన్ ఇంటికి వెళ్లి అతడిని దారుణంగా కత్తులతో పొడిచి చంపి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. నిందితులలోని గౌస్ ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో నిందితుడు. మినాజ్ నాలుగు దోపిడీ దొంగతనాలు, రెండు హత్యాయత్నం కేసులు, అక్బర్ అలీ మూడు చోరీల కేసులో నిందితుడిగా ఉన్నాడు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం


రవీంద్రభారతిలో పురస్కారాలను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్


నివాళులర్పిస్తున్న డాక్టర్ తిరునగరి దేవకీదేవి, ఆచార్య సి.మురళీకృష్ణ తదితరులు

గన్‌ఫౌండ్రీ: సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురికి పురస్కారాలను అందజేశారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు, ఫౌండేషన్ అధ్యక్షురాలు బెల్లం మాధవి పాల్గొన్నారు.

ఘనంగా నివాళి

గోల్కొండ: సావిత్రిబాయి పూలే జయంతిని గుడిమల్కాపూర్‌లో నిర్వహించారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్, బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.జీవన్ సింగ్, ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు కాచి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్‌కుమార్, డిజ్వర్ సింగ్ అశ్విన్‌మోది, వెంకటేశ్వర్, అంబటి శ్రీనివాస్, జె.కృష్ణ, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

సుల్తాన్‌బజార్: సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ డిమాండ్ చేశారు. సెంట్రల్‌జోన్ ఆధ్వర్యంలో కోఠి మహిళా కళాశాలలో నివాళులర్పించారు. పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మందన నవీన్, పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి నాగరాజు, పీడీఎస్‌యూ హైదరాబాద్ జిల్లా నాయకులు దేవేందర్, రమ్య, మానస, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక రుగ్మతలను అంతం చేసేందుకు..

నాంపల్లి: సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయమని ప్రముఖ రచయిత డాక్టర్ తిరునగరి దేవకీదేవి అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు వర్సిటీ సమావేశ మందిరంలో సావిత్రి బాయి పూలే జయంతి సభకు ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ తిరునగరి దేవకీదేవి మాట్లాడారు. భర్త జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి సాంఘిక రుగ్మతలను అంతం చేసేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య సి.మురళీకృష్ణ, వర్సిటీ బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ రత్నశ్రీ పాల్గొన్నారు.

అందరికీ ఉచిత విద్య అవసరం

నాంపల్లి: దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని మంగళవారం లక్డీకాపూల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రీసోర్స్ సెంటర్‌లో నిర్వహించారు. పిల్లలందరికీ సమానమైన ఉచిత విద్య అనే అంశంపై సదస్సు జరిగింది. దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య వక్తలుగా ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజా షా, ఇఫ్లూ ప్రొఫెసర్ రేఖా, సామాజిక కార్యకర్తలు సజయ, ఖలేదా పర్వీన్, అర్షియా, పారిశ్రామికవేత్తలు అరుణ దాసరి, సువర్ణలత, ఎంవీఎఫ్ వెంకటరెడ్డి హాజరయ్యారు.


నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ తదితరులు



లక్డీకాపూల్‌లో మాట్లాడుతున్న ఝాన్సీ గెడ్డం


గుడిమల్కాపూర్‌లో నివాళులర్పిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

ఉస్మానియాలో న్యూ ఇయర్ వేడుకలు


డాక్టర్ నాగేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్ఎంఓ డాక్టర్ రఫీ

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న పలు విభాగాల అధిపతులు, వైద్యులు, ఆర్ఎంఓలు, సిబ్బంది తదితరులతో కలిసి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ కేక్ కట్ చేశారు. వైద్యులు, ఆర్ఎంఓలు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కేలండర్ ఆవిష్కరణ


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

చాంద్రాయణగుట్ట: తెలంగాణ ప్రొహిబిషన్–ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇ.నాగరాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి రాజు, చైర్మన్ మల్లిఖార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి ప్రసాద్‌తో పాటు లేఖాసింగ్, కొండల్ రావు, అశ్విన్, కృష్ణప్రసాద్, శ్రీను, ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీ

గౌలిపురా: చిన్నారుల్లో వచ్చే మెదడు వాపు వ్యాధిని అరికట్టడానికి చిన్నారులకు తల్లిదండ్రులు రెండు డోసుల వ్యాక్సిన్ అందజేయాలని అలియాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పొన్నం అన్నపూర్ణ తెలిపారు. ప్రభుత్వం చిన్నారులకు ఉచితంగా అందజేస్తున్న ఈ వ్యాక్సిన్ ప్రక్రియను బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మొదటి డోస్ చిన్నారి పుట్టిన 9 నెలల్లో, రెండో డోస్ 16 నెలల్లో అందజేస్తామన్నారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశీర్వచనాలు

గోల్కొండ: వీణస్ విద్యాసంస్థల అధినేత ప్రముఖ విద్యావేత్త మహ్మద్ హిదాయత్ అలీఖాన్ కూతురు పెళ్లి ఘనంగా జరిగింది. టోలీచౌకీ ఇస్లామిక్ సెంటర్ మసీదులో సీదాసాదాగా జరిగిన వేడుకల్లో పలు విద్యా సంస్థలకు చెందినవారు పాల్గొని వరుడు మాజ్‌ను ఆశీర్వదించారు.



అన్ని పండగలకు ఆదరణ


రంగనాథస్వామి ఆలయంలో పూజల్లో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు నందకిశోర్ వ్యాస్, పూజవ్యాస్ బిలాల్ దంపతులు

అబిడ్స్: అన్నివర్గాల ప్రజల పండగలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆదరణ లభించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే ప్రతివర్గం ప్రజల పండగలను ప్రభుత్వమే స్వయంగా చేపడుతోందని అన్నారు. ముక్కోటి ఏకాదశి, ద్వాదశి వేడుకలను పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గం, జియాగూడ రంగనాథస్వామి ఆలయాల్లో ఆయన పూజలు చేశారు. అనంతరం నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల సంప్రదాయాలు, సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా చాటుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండే విధంగా కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందసింగ్, దినేష్‌సింగ్, సంతోష్, ఈషా, సునీల్‌సింగ్, సాయినాథ్, శివ, పుష్ప, ఆశా బిరాదర్, లత, గిరిజ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

మన కళలను భవిష్యత్ తరాలకు అందించాలి


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్

సుల్తాన్‌బజార్: అంతరించిపోతున్న కళలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జయేష్ రంజన్ అన్నారు. సీఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం కోఠిలోని ఎస్‌బీఐ బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓయూవెర్ పేరిట ఏర్పాటు చేసిన ఆర్ట్ క్యాంపును బ్యాంక్ సీజీఎం అమిత్ జింగ్రాన్‌తో కలిసి జయేష్ రంజన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కళాకారులను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ఎస్బీ ఈ ఆర్ట్ క్యాంపును నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్యాంపులో రాష్ట్రంలోని 27 మంది ప్రముఖ చిత్రకారులు నేతృత్వంలో 5 రోజుల పాటు వివిధ చిత్రాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌బీఐ ఆర్థిక లావాదేవీలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్ అన్నారు. 7వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఎస్‌బీఐ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్, అధికారులు హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ నుపుర్ జింగ్రాన్, ఆర్ట్ గ్యాలరీ కో – ఆర్డినేటర్ ఆశా రాధిక, లేడీస్ క్లబ్ మహిళా ప్రతినిధులు, చిత్రకారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు


సీజీఎం పీహెచ్ పట్నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఎస్.మధుసూదర్, కోటిరెడ్డి తదితరులు

అబిడ్స్: కెనరా బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ ఉద్యోగులు విశేషంగా కృషి చేస్తున్నారని తెలంగాణ కెనరా బ్యాంక్ సర్కిల్ సీజీఎం పీహెచ్ పట్నాయక్ పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా అధునాతన టెక్నాలజీతో సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. తెలంగాణ కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బీఎస్.మధుసూదన్, మంజీరా సొసైటీ కార్యదర్శి కోటిరెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్ మంజుల, వినయ్‌కుమార్, గౌరిగే శ్రీనివాస్, సతీష్‌కుమార్, సూర్యకుమార్, శంకర్‌రెడ్డి, మోహన్‌రాజ్, సీజీఎం పీహెచ్ పట్నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ.. కెనరా బ్యాంక్ యాజమాన్యం ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: అధికారులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. టోలిచౌకీలోని తన కార్యాలయంలో పలువురు బల్దియా అధికారులు రామ్‌కీ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన శానిటేషన్ పనులపై వారితో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పనులు మరింత ప్రణాళికాబద్ధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. చెత్త ఊడ్చే పనులు సక్రమంగా జరుగుతున్నా.. చెత్త కుప్పలను తరలించడం లేదని, తనకు తరచూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. శానిటైజేషన్ సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు తమ పరిధిలో పర్యటిస్తూ ఉండాలని అన్నారు. అంతేగాకుండా బస్తీలు, కాలనీల నుంచి వస్తున్న ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అధికారులను కోరారు.